

ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888

ఎడిటర్: నాగేంద్ర | సంపుటి : 01 | సంచిక : 245 | హైదరాబాద్ 14-12 - 2024 | పేజీలు : 4 | వెల రూ.6/-





## అందరికీ సంక్షేమం
## అదే స్వర్ణాంధ్ర విజన్

అందరికీ ఆరోగ్యం, సంపద, సంతోషం ఇవ్వటమే స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యమని ఏపీ సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. పేదరికం లేని సమాజం అనేది మంత్రంగా మారాలని, ఆర్థిక అసమానతలు తగ్గించటమే ధ్యేయమన్నారు. విజయవాడ ఇందిరా గాంధీ స్టేడియంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్ర విజన్-2047 డాక్యుమెంటును ఆవిష్కరించారు.



### రాజ్యసభ ఎంపీగా
## ఆర్.కృష్ణయ్య ఏకగ్రీవం..

రాజ్యసభ ఎంపీ ఆర్.కృష్ణయ్య ఏకగ్రీవం అయ్యారు. ఈ మేరకు శుక్రవారం రిటర్నింగ్ అధికారి నుంచి నియామక పత్రాన్ని స్వీకరించారు. ఈ నేపథ్యంలో ఆయనకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.




### ఏపీకి అవార్డుల పంట..
## రాష్ట్రపతి చేతులమీదుగా స్వీకరణ!

ఎన్టీఆర్ జిల్లాలోని ముప్పాళ్ల గ్రామ పంచాయతీ రాష్ట్రపతి అవార్డును దక్కించుకుంది. ముప్పాళ్ల గ్రామం జాతీయ స్థాయిలో సామాజిక న్యాయం, సోషల్ సెక్యూరిటీ విభాగాల్లో ఉత్తమ పంచాయతీగా ఎంపికై ఈ గౌరవాన్ని పొందింది. ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్మ చేతుల మీదుగా ముప్పాళ్ల గ్రామ సర్పంచ్ కుసుమరాజు వీరమ్మ, ఉపసర్పంచ్ నల్ల రవి, పంచాయతీ కార్యదర్శి సాయిరాం ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందుకున్నారు.అలాగే అనకాపల్లి జిల్లాలోని నాయంపూడి, తగరంపూడి పంచాయతీలు కూడా జాతీయ ఉత్తమ పంచాయతీ అవార్డులను అందుకున్నాయి.

## భయపడొద్దు...
## రాజీపడొద్దు


### -డిప్యూటీ సీఎం
### పవన్ కళ్యాణ్




- ప్రజలకు తమ శక్తి తెలిసింది
- ఆఫీసర్లంటే అనుసంధాన కర్తలు
- గతంలో గట్టిగా అడగలేదు
- అందుకే ఇన్నీ సమస్యలు
- విజన్ స్వర్ణాంధ్ర మహా సంకల్పం
- అప్పట్లో విజన్ 2020 అర్థం కాలేదు

### సైబరాబాద్ చీఫ్ ఆర్కిటెక్ట్ చంద్రబాబే
### విజయవాడ సభలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

విజయవాడ ):ఉన్నతాధికారులంటే ప్రజలకు పాలకులకు మధ్య అనుసంధానకర్తలు అని, గత అయిదేళ్లలో ఒక్క ఉన్నతాధికారైనా గట్టిగా చెప్పి ఉంటే ఈనాడు ఇన్ని సమస్యలు వచ్చేవి కాదని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. విజయవాడలోని ఇందిరాగాంధీ స్టేడియంలో స్వర్ణాంధ్ర విజన్-2047 ఆవిష్కరణ కార్యక్రమంలో పవన్ మాట్లాడుతూ.. ఎంతో అనుభవంతో ముఖ్యమంత్రి రూపొందించిన విజన్ డాక్యుమెంట్‌ను సమర్థంగా అమలు చేయాలన్నారు.





### అల్లు అర్జున్ కు మధ్యంతర బెయిల్

హైదరాబాద్ : సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో అల్లు అర్జున్ కు హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. తనపై నమోదైన కేసులను కొట్టివేయాలని కోరుతూ అల్లు అర్జున్ వేసిన పిటిషన్ పై విచారణ జరిపిన కోర్టు ఆ కేసులను కొట్టి వేసేందుకు నిరాకరించింది.

# జమిలికి సై

- లోక్‌సభ, అన్ని అసెంబ్లీలకు ఒకేసారి పోలింగ్
- రెండు సవరణ బిల్లులకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం
- వచ్చేవారమే పార్లమెంటులో ప్రవేశపెట్టే చాన్స్.. వెంటనే జేపీసీకి వెళ్తుందంటున్న బీజేపీ వర్గాలు
- 2 బిల్లులను పార్లమెంటు ఆమోదిస్తే చాలు.. తొలిబిల్లుకు ఉభయసభల్లో 2/3 మెజారిటీ అవసరం
- స్థానిక సంస్థలను చేర్చే ఆలోచనకు విరామం
- సగం రాష్ట్రాల ఆమోదం అవసరమవడం వల్లే..
- బిల్లులను చూసి స్పందిస్తామన్న కాంగ్రెస్
- జమిలి కన్నా పెద్ద సమస్యలున్నాయని వ్యాఖ్య
- తీవ్రంగా వ్యతిరేకించిన డీఎంకే, తృణమూల్
- మద్దతు ఇచ్చిన పార్టీలు: బీజేపీ, అన్నాడీఎంకే, అప్నాదళ్,







### ప్రపంచ చెస్ చాంప్‌కు భారీ బహుమతి..

అతి చిన్న వయసులోనే ప్రపంచ చెస్ ఛాంపియన్‌గా నిలిచిన గుకేశ్‌పై సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. దేశం నలుమూలల నుంచి ప్రముఖులు అతనిపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. కాగా, ప్రపంచ చెస్ ఛాంపియన్ గుకేశ్‌కు తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం భారీ నగదు బహుమతిని ప్రకటించింది.

## అందరికీ సంక్షేమం
## అదే స్వర్ణాంధ్ర విజన్ చంద్రబాబు

అందరికీ ఆరోగ్యం, సంపద, సంతోషం ఇవ్వటమే స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యమని ఏపీ సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. పేదరికం లేని సమాజం అనేది మంత్రంగా మారాలని, ఆర్థిక అసమానతలు తగ్గించటమే ధ్యేయమన్నారు. విజయవాడ ఇందిరా గాంధీ స్టేడియంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్ర విజన్-2047 డాక్యుమెంటును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు, ముఖ్య అధికారులు పాల్గొన్నారు. పెద్దఎత్తున నిర్వహించే ఈ కార్యక్రమానికి కృష్ణా, గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల నుంచి దాదాపు 25 వేల మంది హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, ప్రభుత్వం, ప్రజలు, ప్రైవేటు భాగస్వామ్యంతో (పీ4 విధానంలో) పేదరిక నిర్మూలన చేయాలని సూచించారు.

ప్రతి ఇంటిలో ఓ పారిశ్రామికవేత్త రావాలి

నాడు విజన్ 2020 సంకల్పంలో భాగంగా ప్రతి ఇంటి నుంచీ ఓ ఐటీ ఉద్యోగి తయారయ్యాడని, విజన్ 2047లో భాగంగా ఇప్పుడు ప్రతి ఇంటి నుంచి ఓ పారిశ్రామికవేత్త తయారు కావాలని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరికీ ఉద్యోగ, ఉపాధి కల్పనే రెండో సూత్రమని తెలిపారు. ఇందులో భాగంగా పరిశ్రమలు ఏర్పాటును ప్రోత్సహిస్తూ నాణ్యత కలిగిన ఉద్యోగాలిప్పించే దిశగా కృషి చేస్తున్నామన్నారు. ప్రపంచంలో తగ్గుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని రాష్ట్రంలో జనాభా హెచ్చు తగ్గులను సమన్వయం చేయటాన్ని ఉద్యమంగా చేపట్టాలని సూచించారు. నైపుణ శిక్షణ ఇప్పించి, మానవవనరుల అభివృద్ధి చేయటం మూడో సూత్రంలో ప్రధానమని తెలిపారు. తాగడానికి, వ్యవసాయానికి, పరిశ్రమలకు అవసరమైన నీటిని అందిస్తూ, నీటిభద్రతకు ప్రాధాన్యమివ్వాలనే నాలుగో సూత్రంతో కరవు రహిత ఆంధ్రప్రదేశ్కు శ్రీకారం చుడుతున్నామని వెల్లడించారు. రైతుకు వ్యవసాయ ఖర్చులు తగ్గించి సాంకేతికత పెంచి, గౌరవంగా జీవించేలా చేసేందుకు వ్యవసాయానికి సాంకేతికతను అనుసంధానిస్తూ ఆరో సూత్రంగా విజన్లో చేర్చామని చంద్రబాబు వివరించారు.

**ఏపీ దశ దిశను మార్చుతుంది**

స్వర్ణాంధ్ర విజన్ 2047 రాష్ట్ర దశ దిశను మారుస్తుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ప్రజల తలరాతల్ని, భావితరాల భవిష్యత్తును మార్చే డాక్యుమెంట్ ఆవిష్కరణ సరికొత్త చరిత్రకు నాందిపలికారని అన్నారు. రాష్ట్రంలో విధ్వంసం నాడు ఊహించిన దానికంటే ఎక్కువ జరిగిందని నేడు పని చేస్తుంటే తెలుస్తోందని అన్నారు. పరిపాలన ప్రారంభించిన 6 నెలల్లోనే విజన్ డాక్యుమెంట్ రూపొందించి దేశానికి అంకితం చేశామంటే, అది ప్రజల పట్ల తమకున్న బాధ్యతకు నిదర్శనమని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు.

**ప్రపంచంలోనే తెలుగుజాతి నెంబర్ వన్**

తెలుగుజాతి ప్రపంచంలోనే నెంబర్ 1గా, ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రగామిగా నిలవాలనే సంకల్పంతో ముందుకెళ్తున్నామన్నారు. నేడు 3 వేల డాలర్లకంటే తక్కువగా ఉన్న తలసరి ఆదాయం 2047 నాటికి 42 వేల డాలర్లకు పెరగాలన్నది లక్ష్యమని తెలిపారు. విజన్ డాక్యుమెంట్ కోసం 17 లక్షల మంది ప్రజలు తమ ఆలోచనలు పంచుకున్నారన్నారు. సంస్కరణలు ద్వారానే ప్రజల జీవితాల్లో మార్పులు తీసుకురాగలమని చంద్రబాబు అభిప్రాయపడ్డారు.

**విద్యార్థులతో ముఖాముఖి**

స్వచ్ఛాంధ్ర అంటే స్వచ్ఛమైన ఆలోచనలు ఉండాలంటూ స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ కార్యక్రమం స్టాల్స్ వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు ఛలోక్తులు విసిరారు. పరీక్షలకు ఎలా సిద్ధమవుతున్నారంటూ విద్యార్థులతో సీఎం ముచ్చటించారు. మహిళా రైతులతో ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ముఖాముఖి మాట్లాడారు. మహిళా ఆర్థికాభివృద్ధికి అందుతున్న తోడ్పాటుపై నేతలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆక్వా ఉత్పత్తుల రవాణాలో ఇబ్బందులు పరిష్కరించాలని ఆక్వా రైతులు కోరారు. మహిళా ఆర్థికాభివృద్ధికి ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటామని డ్వాక్రా మహిళ సుహాసిని అన్నారు. 2047 నాటికి ఏపీ దేశంలోనే అగ్రస్థానంలో నిలవాలని ఇంటర్మీడియట్ విద్యార్థిని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విజన్ స్వర్ణాంధ్ర 2047పై ప్రత్యేక వీడియో విడుదల చేశారు.

## రాజ్యసభ ఎంపీగా ఆర్.కృష్ణయ్య ఏకగ్రీవం..

రాజ్యసభ ఎంపీ ఆర్.కృష్ణయ్య ఏకగ్రీవం అయ్యారు. ఈ మేరకు శుక్రవారం రిటర్నింగ్ అధికారి నుంచి నియామక పత్రాన్ని స్వీకరించారు. ఈ నేపథ్యంలో ఆయనకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

సందర్భంగా ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి రాజ్యసభ సభ్యుడిగా అవకాశం కల్పించినందుకు ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హెూంమంత్రి అమిత్ షా, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాలలో బీసీలకు అందుతున్న సంక్షేమ పథకాలు యావత్ భారతదేశం మొత్తం అందేలాగా ప్రధాని మోడీతో చర్చించి రూట్ మ్యాప్ ఖరారు చేసామని స్పష్టం చేశారు.

కాగా, రిటర్నింగ్ అధికారి నుంచి నియామక పత్రాన్ని తీసుకున్న సమయంలో ఆర్.కృష్ణయ్య వెంట బీసీ సంక్షేమ సంఘం జాతీయ యువజన అధ్యక్షుడు గవ్వల భరత్ కుమార్ తదితరులున్నారు. అనంతరం కృష్ణయ్యను ఘనంగా సన్మానించారు.

## ప్రపంచ చెస్ చాంప్కు భారీ బహుమతి..

అతి చిన్న వయసులోనే ప్రపంచ చెస్ ఛాంపియన్గా నిలిచిన గుకేశ్పై సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. దేశం నలుమూలల నుంచి ప్రముఖులు అతనిపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. కాగా, ప్రపంచ చెస్ ఛాంపియన్ గుకేశ్కు తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం భారీ నగదు బహుమతిని ప్రకటించింది.

అతడిపై ప్రశంసల వర్షం కురిపించిన.. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ గుకేశ్కు రూ.ఐదు కోట్ల నగదు బహుమతి ఇస్తామని చెప్పారు. జాతి గర్వపడేలా చేసిన గుకేశ్కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ విషయాన్ని నేరుగా సీఎం స్టాలినే ఎక్స్ వేదికగా ప్రకటించారు.

## అల్లు అర్జున్ కు మధ్యంతర బెయిల్

హైదరాబాద్ : సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో అల్లు అర్జున్ కు హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. తనపై నమోదైన కేసులను కొట్టివేయాలని కోరుతూ అల్లు అర్జున్ వేసిన పిటిషన్ పై విచారణ జరిపిన కోర్టు ఆ కేసులను కొట్టి వేసేందుకు నిరాకరించింది. అయితే తమ క్లయింట్ కు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని అర్జున్ న్యాయవాదులు కోరారు.. దీనిపై స్పందించిన హైకోర్టు షరతులతో కూడిన ముందస్తు బెయిల్ ను మంజూరు చేసింది..

అల్లు అర్జున్కు హైకోర్టులో భారీ ఊరట దక్కింది. నాలుగు వారాల వెసులు బాటుతో మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తూ హైకోర్టు తీర్పు ఇచ్చింది. ఈ కేసులో పెట్టిన సెక్షన్లు అల్లు అర్జున్కు వర్తించవని హైకోర్టు తెలిపింది. యాక్టర్ అయినంత మాత్రాన సామాన్య పౌరుడికి వర్తించే మినహాయింపులను నిరాకరించలేమని పేర్కొంది. అల్లు అర్జున్కు కూడా జీవించే హక్కు ఉందని హైకోర్టు స్పష్టం చేసింది. కేవలం నటుడు కాబట్టే 105 (%దీ%), 118 సెక్షన్ల కింద నేరాలను అల్లు అర్జున్కు ఆపాదించాలా? అని హైకోర్టు స్పందించింది. రేవతి కుటుంబంపై సానుభూతి ఉందని తెలిపింది. అంత మాత్రాన నేరాన్ని ఒక్కరిపైనే రుద్దలేం అని పేర్కొంది. ఇప్పటికే చంచల్ గూడ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న అల్లు అర్జున్ నుంచి రూ.50 వేలు వ్యక్తిగత బాండ్ తీసుకుని తక్షణం విడుదల చేయాలని ఆ జైలు సూపరింటెండెంట్ ను హైకోర్టు ఆదేశించింది.

## భయపడొద్దు .. రాజీ పడొద్దు:
## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

**ప్రజలకు తమ శక్తి తెలిసింది**
**ఆఫీసర్లంటే అనుసంధాన కర్తలు**
**గతంలో గట్టిగా అడగలేదు**
**అందుకే ఇన్నీ సమస్యలు**
**విజన్ స్వర్ణాంధ్ర మహా సంకల్పం**
**అప్పట్లో విజన్ 2020 అర్థం కాలేదు**
**సైబరాబాద్ చీఫ్ ఆర్కిటెక్ట్ చంద్రబాబే**
**విజయవాడ సభలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్**

విజయవాడ ):ఉన్నతాధికారులంటే ప్రజలకు పాలకులకు మధ్య అనుసంధానకర్తలు అని, గత అయిదేళ్లలో ఒక్క ఉన్నతాధికారైనా గట్టిగా చెప్పి ఉంటే ఈనాడు ఇన్ని సమస్యలు వచ్చేవి కాదని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. విజయవాడలోని ఇందిరాగాంధీ స్టేడియంలో స్వర్ణాంధ్ర విజన్-2047 ఆవిష్కరణ కార్యక్రమంలో పవన్ మాట్లాడుతూ.. ఎంతో అనుభవంతో ముఖ్యమంత్రి రూపొందించిన విజన్ డాక్యుమెంట్ను సమర్థంగా అమలు చేయాలన్నారు. ముఖ్యమంత్రి రూపొందించిన విజన్ డాక్యుమెంట్ను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ఉన్నతాధికారులదే అని వెల్లడించారు. దయచేసి గత ప్రభుత్వంలో మాదిరిగా భయపడుతూ రాజీపడొద్దని తెలిపారు. ప్రజలు కూడా తమ శక్తిని తాము తెలుసుకుని ఎన్నికల్లో గట్టి తీర్పు చెప్పారన్నారు. ప్రజా భాగస్వామ్యంతోనే అధికారులతో గట్టిగా పని చేయించగలమని అన్నారు. ఎన్నికలప్పుడు కనబరిచిన బాధ్యతను కొనసాగించాలని పవన్ అన్నారు. నా ముక్కు సూటితనంతో రాష్ట్రానికి మంచే జరగాలి అని అన్నారు.

చంద్రబాబుపై ప్రశంసల జల్లు

ప్రజల జీవితాలు బాగుపడాలంటే సరైన సారథ్యం వహించే మహానాయకుడు సీఎం చంద్రబాబు అని ఉపముఖ్యమంత్రి అన్నారు. విజన్ స్వర్ణాంధ్ర డాక్యుమెంట్ కోట్లాది మంది కలలను సాకారం చేసే మహాసంకల్పమన్నారు. పార్టీ పెట్టి తాను నలిగిన తర్వాతే చంద్రబాబు విలువేంటో మరింత తెలిసి ఆయనపై అపార గౌరవం పెరిగిందని చెప్పుకొచ్చారు. పార్టీ నడపటం అంటే ఆత్మహత్యా సదృశ్యంతో సమానమన్నారు. ప్రతీ ఒక్కరికీ దిక్సూచీ అవసరమన్నారు. విజన్ 2020 తన స్థాయికి అర్థం కాలేదని తెలిపారు. ఫలితాలతో విజన్ 2020 అర్థమైందన్నారు. నాడు రాళ్లు రప్పలు చూసిన ప్రాంతంలో చంద్రబాబు సైబర్ సిటీ మహానగరాన్ని చూశారన్నారు. లక్షల మందికి ఉపాధి కల్పిస్తున్న సైబరాబాద్ రూపకర్త, శిల్పి, చీఫ్ ఆర్కిటెక్ట్ చంద్రబాబే అంటూ కొనియాడారు. ఎంతో కష్టపడి కట్టిన ట్విన్ టవర్స్ను ఉగ్రవాదులు ఒక పూటలోనే కూల్చేశారని.. నిర్మాణం విలువ తెలియని గత పాలకులూ ఇదే మాదిరి వ్యవహరించారన్నారు. చంద్రబాబు ఓపికను ఎన్నిసార్లు మెచ్చుకున్నా సరిపోదు, మేం మా కోసం కలలు కంటే ఆయన ప్రజల కోసం కలలు కంటున్నారు. అలాంటి అనుభవజ్ఞుడి వద్ద పనిచేయటం ఎంతో గర్వంగా ఉంది అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వెల్లడించారు.

## జమిలికి సై

**లోక్సభ, అన్ని అసెంబ్లీలకు ఒకేసారి పోలింగ్**
**రెండు సవరణ బిల్లులకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం**
**వచ్చేవారమే పార్లమెంటులో ప్రవేశపెట్టే చాన్స్.. వెంటనే జేపీసీకి వెళ్తుందంటున్న బీజేపీ వర్గాలు**
**2 బిల్లులను పార్లమెంటు ఆమోదిస్తే చాలు.. తొలిబిల్లుకు ఉభయసభల్లో 2/3 మెజారిటీ అవసరం**
**స్థానిక సంస్థలను చేర్చే ఆలోచనకు విరామం**
**సగం రాష్ట్రాల ఆమోదం అవసరమవడం వల్లే..**
**బిల్లులను చూసి స్పందిస్తామన్న కాంగ్రెస్**
**జమిలి కన్నా పెద్ద సమస్యలున్నాయని వ్యాఖ్య**
**తీవ్రంగా వ్యతిరేకించిన డీఎంకే, తృణమూల్**
**మద్దతు ఇచ్చిన పార్టీలు: బీజేపీ, అన్నాడీఎంకే, అప్నాదళ్, బిజూజనతాదళ్, అసోం గణపరిషత్, శివసేన, జేడీయూ, అకాలీదళ్**
**వ్యతిరేకించిన పార్టీలు: కాంగ్రెస్, సీపీఎం, తృణమూల్ కాంగ్రెస్, ఎస్పీ, ఎంఐఎం, సీపీఐ, డీఎంకే, బీఎస్పీ, ఆప్**
**స్పందించనివి: టీడీపీ, వైసీపీ, బీఆర్ఎస్, ఎన్సీపీ, ఆర్జేడీ, ఆర్ఎల్డీ, జేడీఎస్, ఝార?ండ్ ముక్తి మోర్చా, ఇండియన్ యూనియన్ ముస్లింలీగ్, నేషనల్ కాన్ఫరెన్స్, కేరళ కాంగ్రెస్**
**న్యూఢిల్లీ, డిసెంబరు12 :**

జమిలి ఎన్నికల దిశగా కేంద్ర ప్రభుత్వం కీలకమైన ముందడుగు వేసింది. లోక్సభకు, దేశంలోని అన్ని రాష్ట్రాల శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించేందుకు ఉద్దేశించిన రెండు బిల్లులకు గురువారం కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. వచ్చే వారం మొదటి రెండు రోజుల్లో పార్లమెంటు ఉభయ సభల్లో బిల్లులను ప్రవేశపెట్టాలని నిర్ణయించారు. రెండు బిల్లుల్లో మొదటిది లోక్సభ, రాష్ట్ర అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించేందుకు ఉద్దేశించిన రాజ్యాంగ సవరణ బిల్లు కాగా, రెండోది శాసనసభలున్న కేంద్ర పాలిత ప్రాంతాలైన ఢిల్లీ, పుదుచ్చేరి, జమ్మూ కశ్మీర్లకు ఎన్నికలను ఒకేసారి నిర్వహించేందుకు ఉద్దేశించిన సాధారణ బిల్లు. పార్లమెంటు ఉభయ సభల్లో కేవలం సాధారణ మెజారిటీ ఉన్న ఎన్డీయే ప్రభుత్వం రాజ్యాంగ సవరణ బిల్లును నెగ్గించుకోవాలంటే తప్పనిసరిగా అద్భుతం చేయాలి. లేదా విపక్షాల సహకారాన్ని తీసుకోవాలి. ఈ విషయంలో చాలా జాగ్రత్తగా అడుగులు వేస్తున్న ప్రభుత్వం గురువారం నాటి క్యాబినెట్ సమావేశానికి సంబంధించి ఎలాంటి బ్రీఫింగ్ ఇవ్వలేదు. నోట్ కూడా విడుదల చేయలేదు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో కేవలం ఉభయ సభల్లో బిల్లులను ప్రవేశపెట్టి, వెంటనే సంయుక్త పార్లమెంటరీ కమిటీ(జేపీసీ) పరిశీలనకు పంపుతారని బీజేపీ వర్గాలు వెల్లడించాయి.

%నాదీచీ% ఛానల్ ఫాలో అవ్వండి
%ూశ్రీఖుఎఖఅఎబ్వ
ఖీబశ్రీశ్రీంఎతీవవఅ

%జమిలి ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారనే విషయంపైనా స్పష్టతనివ్వలేదు. తదుపరి సార్వత్రిక ఎన్నికలు ఎప్పుడు జరిగినా జమిలి ఎన్నికల రూపంలోనే జరుగుతాయని పార్టీ వర్గాలు తెలిపాయి. ఒకే దేశం ఒకే ఎన్నికల దిశగా ఎంతోకొంత ముందుకు వెళ్లాలని కృత నిశ్చయంతో ఉన్న ప్రభుత్వం ఇందుకు జేపీసీ మార్గాన్ని ఎంచుకున్నట్లు తెలుస్తోంది. ఈసారి పంచాయతీ, మునిసిపల్ ఎన్నికల విషయంలో మాత్రం కేంద్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకోలేదు. స్థానిక ఎన్నికలను తర్వాత దశలో పరిశీలిస్తారని బీజేపీ వర్గాలు తెలిపాయి. జమిలి కోసం మొత్తం ఆరు బిల్లులు పెట్టాల్సి ఉండగా ప్రస్తుతం రెండింటికే పరిమితం అవుతున్నారు. తర్వాత దశల్లో అవి కూడా వీటికి జత చేరతాయని అంటున్నారు. తొలి బిల్లులో రాజ్యాంగంలోని ఆర్టికల్ 83(పార్లమెంటు కాలపరిమితి), ఆర్టికల్ 172(అసెంబ్లీ కాలపరిమితి)లను సవరిస్తారు. ఇందుకు ఉభయ సభల్లో హాజరైన సభ్యుల్లో మూడింట రెండు వంతుల మంది సభ్యుల మద్దతు అవసరం. లోక్సభలో మూడింట రెండు వంతులు అంటే 361 మంది సభ్యుల మద్దతు కావాలి. ఎన్డీయే కూటమి బలం 293 మాత్రమే. వైసీ పీ, బీజేడీ, అన్నాడీఎంకే మద్దతు ఇచ్చినా 2/3 చేరుకోవడం అసాధ్యం. రాజ్యసభలోనూ 154 మంది ఎంపీల మద్దతు కావాలి. ఎన్డీయే బలం నామినేటెడ్ సభ్యులు కలుపుకొని 119 మాత్రమే. అంటే, ఉభయ సభల్లో బిల్లు నెగ్గడం అంత తేలికేమీ కాదని చెబుతున్నారు.లోక్సభ, అసెంబ్లీ జమిలిపైనే దృష్టి

లోక్సభ, అసెంబ్లీలకు మాత్రమే జమిలి ఎన్నికలు నిర్వహిస్తే రాష్ట్ర ప్రభుత్వాలను సంప్రదించాల్సిన అవసరం ఉండదని కేంద్రం భావిస్తోంది. స్థానిక ఎన్నికలను వాటితోపాటు కలిపితే కనీసం సగం రాష్ట్రాల అసెంబ్లీల్లోనైనా అమోదం పొందాల్సి ఉంటుందని బీజేపీ వర్గాలు అంటున్నాయి. ప్రస్తుతం లోక్సభ, అసెంబ్లీ ఎన్నికలపైనే పూర్తి దృష్టి కేంద్రీకరించాలని మోదీ ప్రభుత్వం భావిస్తున్నట్టు ఈ వర్గాలు తెలిపాయి. మూడు నెలల క్రితం మాజీ రాష్ట్రపతి రామ్నాథ్ కోవింద్ కమిటీ సమర్పించిన నివేదికలో లోక్సభ, అసెంబ్లీలతో పాటు స్థానిక సంస్థలకూ ఒకేసారి ఎన్నికలు జరపాలని, దేశవ్యాప్తంగా ఒకే ఓటర్ల జాబి తా రూపొందించాలని సిఫారసు చేసింది. స్థానిక సంస్థల ఎన్నికలను కూడా చేర్చాలంటే 324(ఎ) పేరుతో ఆర్టికల్ను చేర్చాలని చెప్పింది. దీనికి సగం రాష్ట్రాల శాసనసభల ఆమోదం అవసరం. దీన్ని ప్రస్తుతానికి పక్కనబెట్టారు. కోవింద్ కమిటీ మూడు రాజ్యాంగ అధికరణలకు, మూడు చట్టాలకు కలిపి మొత్తం 18 సవరణలు సూచించింది. ప్రభుత్వ పాల న సాఫీగా జరగడానికి జమిలి ఎన్నికలు అవసరమని తాము భావిస్తున్నట్టు బీజేపీ చీఫ్ విఫ్ సంజ య్ జైశ్వాల్ తెలిపారు. ప్రతి కొద్ది నెలలకు ఎన్నికలు జరగడం వల్ల ప్రభుత్వ సమర్థత తగ్గిపోతుందని, అధికారులు, రాజకీయ నాయకులు నిరంతరం ఎన్నిక ల ప్రక్రియలో తలమునకలై ఉంటారని, సంక్షేమ పథకాలు అమలు చేయడం సాధ్యం కాదని జైశ్వాల్ చెప్పారు.

జమిలిని ప్రవేశపెడితే ఐదేళ్ల పాటు పాలన సాఫీగా సాగుతుందని ఆయన ఒక జాతీయ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. 1971 వరకు జమిలి ఎన్నికలు నిరాటంకంగా జరిగాయ ని, తర్వాతే వాటికి అంతరాయం కలిగింద న్నారు. దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు నిర్వహించడాన్ని 30కి పైగా పార్టీలు సమర్థిస్తున్నాయి. కాంగ్రెస్ సహా మరో 15 పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి. ఈ ప్రతిపాదన ఆచరణాత్మమైనది కాదని కాంగ్రెస్ అంటోంది. జమిలి ప్రజాస్వామ్య వ్యతిరేకమ ని, ప్రాంతీయ ఆకాంక్షలకు గొంతు లేకుండా పోతుందని, సమాఖ్య వ్యవస్థ దెబ్బతింటుందని తమిళనాడు సీఎం, డీఎంకే అధినేత స్టాలిన్ వ్యాఖ్యానించారు. జమిలిని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు ప్రకటించారు. బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ అధినేత మమతా బెనర్జీ కూడా జమిలిని వ్యతిరేకించారు. రాజ్యాంగ ఉల్లంఘన, సమాఖ్య వ్యతిరేకం అని వ్యా ఖ్యానించారు. జమిలి ఎన్నికలపై తమకు అనేక సందేహాలు ఉన్నాయని, బిల్లులు సభలోకి వచ్చాక స్పందిస్తామని లోక్సభలో కాంగ్రెస్ ఉపనేత గౌరవ్ గొగో య్ అన్నారు. ఎన్నికల ప్రక్రియలో జమిలికి మించిన తీవ్రమైన సమస్యలు ఉన్నాయన్నారు. నాలుగు రాష్ట్రా ల్లో ఒకేసారి ఎన్నికలు పెట్టలేని పరిస్థితి దేశంలో ఉందని, దేశమంతా పెడతానని చెబుతున్న మోదీకి ఎంతటి సాధనా సంపత్తి అవసరమో అంచనా ఉందా? అని వి.హనుమంతరావు ప్రశ్నించారు.

**ఏడు దేశాల్లో పరిశీలన**

కోవింద్ కమిటీ జమిలి ఎన్నికలకు అనుకూలంగా నివేదిక ఇవ్వడానికి ముందు జమిలి ఎన్నికలను నిర్వహించే ఏడు దేశాలను సందర్శించింది. దక్షిణాఫ్రికా, జర్మనీ, స్వీడన్, జపాన్, ఇండోనేసియా, ఫిలిప్పీన్స్, బెల్జియం దేశాల ఎన్నికల విధానాలను పరిశీలించింది. కోవింద్ కమిటీ నివేదిక ప్రకారం లోక్సభ, శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలి. తర్వాత వంద రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు ఒకేసారి నిర్వహించాలి. గత సెప్టెంబరులో మోదీ ప్రభుత్వం కోవింద్ కమిటీ నివేదికను ఆమోదించింది. దక్షిణాఫ్రికాలో లోక్సభ, శాసనసభల ఎన్నికలు ఒకేసారి ఐదేళ్లకోసారి జరుగుతాయి. తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయి. స్వీడన్లో ఓట్ల శాతాన్ని బట్టి దామాషా పద్ధతిలో సీట్లు కేటాయిస్తారు. అక్కడ పార్లమెంటు నుంచి స్థానిక సంస్థల వరకు ఒకేసారి నాలుగేళ్లకోసారి ఎన్నికలు నిర్వహిస్తున్నారు. అవిశ్వాస తీర్మానం విషయంలో జర్మనీ పద్ధతిని అనుసరించాలని కోవింద్ కమిటీ సభ్యుడు సుభాష్ సీ కష్యప్ సూచించారు.

నిర్మాణాత్మక అవిశ్వాసం పద్ధతిలో ప్రస్తుత ప్రధానిని తొలగించేందుకు పెట్టే తీర్మానంలోనే మరో ప్రధానిని సాధారణ మెజారిటీతో ఎన్నుకోవాలి. సభ రద్దయితే మిగిలిన కాలానికి మాత్రమే ఎన్నికలు జరగాలి. లోక్సభ కాలపరిమితితో శాసనసభల కాలపరిమితి ముగిసిపోవాలి. అన్ని ఎన్నికలకూ ఒకే ఓటర్ల జాబితా ఉండాలి. అలాగే ప్రభుత్వ ఏర్పాటుకు రాష్ట్రపతి ఒకర్ని పిలవడం కాకుండా పార్లమెంటే సభానాయకుడిని ఎన్నుకోవాలని, అతన్నే రాష్ట్రపతి ప్రభుత్వం ఏర్పాటుకు పిలవాలని కష్యప్ ప్రతిపాదించారు. ఇది జపాన్లో అనుసరిస్తున్న విధానం. 2019లో ఇండోనేసియా విజయవంతంగా ఒకేరోజు దేశవ్యాప్తంగా అన్ని సభలకు ఎన్నికలు జరిపి జమిలి వ్యవస్థలోకి ప్రవేశించింది. ఓటేసిన వారి చేతులను ఇంక్ బాటిల్లో ముంచడం, 4 శాతం ఓట్లు వచ్చిన పార్టీలకు పార్లమెంటులో ప్రవేశం కల్పించడం, 50 శాతం ఓట్లు దాటిన వారికే అధ్యక్షుడిగా అవకాశం కల్పించడం ఇందులో ప్రత్యేకతలు. 20 కోట్ల మంది ఇండోనేసియన్ పౌరులు ఒకేరోజు ఓటేశారు. ఇది ప్రపంచంలోనే ఒకేరోజు జరిగిన అతిపెద్ద పోలింగ్.

## సామాజిక తనిఖీ లో రూ 65230 రికవరీ .



వెలుగోడు డిసెంబర్ 13 రిపబ్లిక్ న్యూస్

వెలుగోడులో 2023 - 24 ఆర్థిక సంవత్సరం ఉపాధి హామీ పథకం 18వ విడత సామాజిక తనిఖీ లో 65230 రూపాయలు రికవరీ చేశారు. సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం శుక్రవారం ప్రాజెక్టు డైరెక్టర్ జనార్ధన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సామాజిక తనిఖీలో మేటీలు, కూలీలు, గ్రామ ప్రజలతో చర్చించారు. అందులో భాగంగానే రూ. 65,230 లు 8 గ్రామ పంచాయతీలలో ఏవైనా పొరపాటుగా నమోదు అయినటువంటి సొమ్మును రికవరీ చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.పి.వో బాలాజీ నాయక్, ఏపిడి అన్వరా బేగం, ఏడిఓ సీభారాణి, ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి, పిఆర్ఎఇ శ్రీనివాసులు, ఏపీవో మల్లికార్జున, హౌసింగ్ ఎ ఇ శ్రీను, ఇంజనీర్ అసిస్టెంట్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మహానందీశ్వరుడి హుండీ ఆదాయం రూ. 59.49 లక్షలు



మహానంది, డిసెంబర్ 13,( రిపబ్లిక్ న్యూస్): మహానందిలో శుక్రవారం నిర్వహించిన హుండీ కానుకల లెక్కింపు ద్వారా రూ. 59,49,355 ఆదాయం లభించినట్లు ఈవో నల్లకాలువ శ్రీనివాసరెడ్డి తెలిపారు. అభిషేక మండపంలో జరిగిన లెక్కింపులో భాగంగా శ్రీ కామేశ్వరి దేవి, శ్రీ మహానందీశ్వర, కోదండ రామాలయం, వినాయక నంది తదితర ఆలయాల ద్వారా రూ. 57,94,430 అన్నదానం విభాగం ద్వారా రూ. 1, 26, 829 గో సంరక్షణ ద్వారా రూ. 28,096 వచ్చిందన్నారు. 43 రోజులకు ఈ ఆదాయం వచ్చినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఏఈఓ మధు, ఆలయ సూపరింటెండెంట్ శశిధర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## శబరిమలకు ప్రయాణం




మహానంది, డిసెంబర్ 13 ,(రిపబ్లిక్ న్యూస్ ) మహానందిలోని పార్వతీపురం, ఈశ్వర్ నగర్, పరిసర గ్రామాల్లో అయ్యప్ప స్వామి దీక్ష స్వీకరించిన స్వాములు శుక్రవారం రాత్రి శబరిమలకు ప్రయాణం అయ్యారు. అయ్యప్ప స్వాములు శబరిమలకు వెళ్తున్న సందర్భంగా బంధు, మిత్రులు మహానంది చేరుకొని అయ్యప్ప దీక్ష దారులను సాగనంపారు. స్వామియే శరణమయ్యప్ప అంటూ దీక్షదారులు భక్తిశ్రద్ధలతో అయ్యప్ప నామ స్మరణ చేస్తూ బయలుదేరారు.

# గడచిన 24 గంటల్లో విజిబుల్ పోలీసింగ్‌లో క్షుణ్ణంగా వాహనాల తనిఖీలు






నిబంధనలు ఉల్లంఘించిన వారిపై తీసుకున్న చర్యలు

మాదల నియంత్రణలో భాగంగా కొనసాగుతోన్న " ఫేస్ వాష్ అండ్ గో " కార్యక్రమం

కట్టుదిట్టంగా నిర్వహిస్తున్న రాత్రి పహారాలు

జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా

నంద్యాల క్రైం, డిసెంబర్ 13, (రిపబ్లిక్ న్యూస్): జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం, మద్యం, ఇసుక, గంజాయి ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా జరుగకుండా నియంత్రించుటకు, శాంతిభద్రతల పరిరక్షణ కొరకు ప్రతిరోజు క్రమం తప్పకుండా జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు విజిబుల్ పోలిసింగ్ నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా పోలీసు అధికారులు, సిబ్బంది వాహనాల తనిఖీలు నిర్వహించారు. నైట్ బీట్ లలో భాగంగా ప్రతి రోజూ సిబ్బంది వారి స్టేషన్ పరిదిలోని నేరచరిత్ర గలవారిపై,అనుమానితులపై, రాత్రి వేళలో అనవసరంగా తిరిగే వారిపై దృషి నిఘా ఉంచుతూ అనుమానితుల వేలిముద్రలు తీసుకొని రాత్రి పూట దొంగతనాలు, అల్లర్లు ,గొడవలు జరగకుండా, మద్యం సేవించి వాహనాలు నడిపే వారి పై చర్యలు తీసుకోవడం జరుగుతుంది.అర్ధరాత్రి దాటాక తెల్లవారుజాము వరకు రాష్ట్రీయ, జాతీయ రహదారులపై వెళ్తున్న లారీలు, తదితర వాహనాలను ఆపి ఆ డ్రైవర్లకు ఫేష్ వాష్ అండ్ గో కార్యక్రమం కొనసాగిస్తున్నారు. జిల్లా పోలీసులు రోడ్డు ప్రమాదాలపై విశ్రుతంగా అవగాహన కల్పిస్తున్నా నిబంధనలు ఉల్లంఘించిన వారిపై మోటారు వాహన చట్టాన్ని ఉపయోగించి గడిచిన 24 గంటల్లో డ్రైవింగ్ లైసెన్స్, వాహన ధ్రువపత్రాలు లేకుండా వాహనాలు నడిపే 441 మందిని గుర్తించి 2,29,375/-రూపాయలను జరిమానా విధించడం జరిగింది. మద్యం సేవించి వాహనాలు నడిపే 21 మందిని గుర్తించి 21 వాహనాలను తదుపరిచర్య నిమిత్తం స్వాధీనం చేసుకోవడం జరిగింది. నేర నియంత్రణ శాంతిభద్రతల పరిరక్షనే లక్షంగా విజిబుల్ పోలిసింగ్‌లో భాగంగా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం నేరమని తెలియజేస్తూ గడిచిన 24 గంటలలో 75 కేసులు నమోదు చేయడంతో పాటు బహిరంగ ప్రదేశాలలో ధూమపానం చేయుచున్న వారిపై 67 కేసులు నమోదు చేసి 5270 రూపాయలు జరిమాన విధించడం జరిగింది. ప్రజల జీవితాలను నాశనం చేసే మట్కా ,జూదం మొదలగు వాటిపై దాడులు చెయ్యడం జరిగింది.ఈ దాడులలో కోవెలకుంట్ల పోలీసు స్టేషన్ పరిధిలో పేకాట ఆడుచున్నారని రాబడిన సమాచారం మేరకు పోలీసు అధికారులు వారి సిబ్బంది సహాయంతో దాడి చేసి ఒక కేసు నమోదు చెయ్యడంతో పాటు 13 మందిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి తదుపరి చర్య నిమిత్తం 15,250/-రూపాయలను స్వాదినం చేసుకోవడం జరిగింది. డోన్ సబ్ డివిజన్ పరిదిలోని ఎన్.రాచర్ల పోలీసు స్టేషన్ పరిదిలో మట్కా ఆడుచున్న వ్యక్తిని కనిపెట్టి ఒక కేసులు నమోదు చేసి అరెస్ట్ చెయ్యడంతోపాటు తదుపరిచర్య నిమిత్తం 3300/-రూపాయలను స్వాదినం చేసుకోవడం జరిగింది. జిల్లాలో నాటు సారాయి ,అక్రమమద్యం నియంత్రించడంలో భాగంగా 02 కేసులు నమోదు చేసి ఇద్దరిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 10 (180 ఎంఎల్) మద్యం బాటిళ్ళు,10 లీటర్ల నాటు సారాయిని స్వాధీనం చేసుకోవడం జరిగింది. జిల్లాలో ఎక్కడైనా రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంటే వెంటనే డయల్ - 100/112 లేదా సంబంధిత పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# చదరంగం బాలల మనోవికాసానికి దోహదం చేస్తుంది: సినీ టీవీ నటుడు సాయికిరణ్

నంద్యాల డిసెంబర్ 13 ( రిపబ్లిక్ న్యూస్):

ముగిసిన రాష్ట్రస్థాయి ర్యాంకింగ్ చెస్ టోర్నమెంట్‌లి

ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నంద్యాల చెస్ అసోసియేషన్ నిర్వహణలో రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ర్యాంకింగ్ టోర్నమెంట్ ముగింపు ఉత్సవంలో సినీ, టీవీ నటుడు, గాయకుడు సాయికిరణ్ పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు.

నంద్యాల జిల్లా సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ అధ్యక్షతన, ప్రధాన కార్యదర్శి రామ సుబ్బారెడ్డి నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, సినీ నటుడు సాయికిరణ్ ముఖ్య అతిథులుగా పాల్గొని విజేతలకు ట్రోఫీలు పతకాలు అందజేశారు.

ఈ సందర్భంగా సాయికిరణ్ మాట్లాడుతూ ప్రతి చదరంగం మన దేశంలోనే ఆవిర్భవించిందని, క్రమ శిక్షణతో కూడిన నిరంతర సాధన ద్వారా నైపుణ్యాన్ని పెంచుకుని జాతీయ అంతర్జాతీయ స్థాయిలో విజేతలుగా నిలవడానికి బాలలకు, యువతకు మంచి అవకాశం ఉందన్నారు. 18 సంవత్సరాల వయసులో దొమ్మరాజు గూకేష్ ప్రపంచ ఛాంపియన్ గా భారతదేశం గర్వించే స్థాయిలో విజయం సాధించి అత్యంత చిన్న వయసులో ఈ ఘనత సాధించిన వ్యక్తిగా రికార్డ్ సృష్టించాడని, అతని యు స్ఫూర్తితో బాలలు చదరంగంలో ముందుకు సాగాలని కోరారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ రామకృష్ణారెడ్డి, డాక్టర్ రవికృష్ణ, నటుడు సాయికిరణ్ లతో పాటు సాయికిరణ్ భార్య స్రవంతి, ఆర్బిటర్ గోవింద జీయర్,లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నిజాముద్దీన్, కార్యదర్శి రమేష్, కోశాధికారి మామిళ్ళ నాగరాజు, ఉపాధ్యక్షులు సోమేశుల నాగరాజు, లయన్స్ క్లబ్ యువజన విభాగం సభ్యులు రాజ్ పవన్, కిషోర్,సుజిత్ రాఘవ,పవన్, రత్నకుమార్ ,సాయి మనోజ్, చదరంగం అసోసియేషన్ సంయుక్త కార్యదర్శులు ఇమామ్ హుస్సేన్ ,రాజా చక్రవర్తి ,కోశాధికారి శ్రీనిష్, పర్యవేక్షకురాలు సుజాత పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ర్యాంకింగ్ చెస్ విజేతలు:

వివిధ వయసు కేటగిరీలలో ప్రథమ స్థానంలో నిలిచిన వారు బాలికలలో అన్షిత( కర్నూలు జిల్లా),పాన్య శ్రీవల్లి (ప్రకాశం జిల్లా),హారిక చౌదరి(అనంతపురం జిల్లా),అక్షయ (కృష్ణా జిల్లా),గీతామాధురి (కృష్ణా జిల్లా) విజయం సాధించగా బాలుర విభాగంలో శౌరి ఆర్యన్ (కడప జిల్లా),కార్తికేయ (కృష్ణా జిల్లా), సాత్విక్ (నెల్లూరు జిల్లా), లలిత్ కౌశిక్ (కృష్ణా జిల్లా),అర్జిత్ (నంద్యాల జిల్లా),భార్గవ శ్రీనివాస్ నాయక్ (పల్నాడు జిల్లా) ప్రథమ స్థానంలో నిలిచి జాతీయ స్కూల్ గేమ్స్ చెస్ పోటీలలో పాల్గొనడానికి అర్హత సాధించారు.




# బాల్య వివాహలను అరికట్టేందుకే కిశోరి వికాసం శిక్షణ తరగతులు

పాములపాడు డిసెంబర్ 13 (రిపబ్లిక్ న్యూస్):-

నంద్యాల జిల్లా, నందికొట్కూరు నియోజవర్గం, మండల పాములపాడులోని, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మండలంలోని అన్నీ ప్రభుత్వ శాఖల అధికారులు మరియు మండలలోని, అన్నీ గ్రామాల సర్పంచులకు మరియు సచివాలయ సిబ్బందికి, పంచాయితీ కార్యదర్శులు, అన్నీ సచివాలయాల ఏఎన్ఎంలు లకు, గ్రామ అభివృద్ధి, ప్రణాళికలపై మరియు కిశోరి వికాసం శిక్షణ కార్యక్రమం మూడు రోజులు నిర్వహించారు. ఈరోజు మూడవ రోజు శిక్షణకు ముఖ్య అతిధిగా స్పెషల్ ఆఫీసర్ అడ్వైజర్.వెంకటరత్నం వచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధిలో అన్నీ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులతో సమన్వయంగా వ్యవహరించి గ్రామంలో చేపట్టవలసిన పనులు అభివృద్ధికి పాటుపడాలన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ-ఎన్. చంద్రశేఖర్ మాట్లాడుతూ మండల స్థాయిలో కిశోర వికాసం మరియు బాల్య వివాహల వల్ల జరిగే అర్థాలపై మరింత అవగాహన పెంచాలన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్.నాగలక్ష్మి దేవి మాట్లాడుతూ బాల్య వివాహాలను అరికట్టడానికె కిశోరి వికాసం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలియజేసారు. అందులో భాగంగా బాల్యవివాహాలు చేయడం వలన, చిన్న వయసులో గర్భాధారణ రావడం వలన, ప్రజల్లో అవగాహన రాహిత్యం, ఆర్థిక పరిస్థితులు అంతంత మాత్రం, చదువు భారం అన్న భావన తల్లిదండ్రులలో, ఉండటం వంటి కారణాలతో, ఈ వివాహాలు అధికంగా సాగుతున్నాయి. దీంతో చదువుతో బంగారు భవిష్యత్తుకు బాటలు పడాల్సిన వయసులో, బాలికల మెడలో పుస్తెలతాడులు పడుతూ కుటుంబ వ్యవస్థలోకి రావాల్సి వస్తోంది అని చెప్పారు. అలాంటి వారిలో 19 ఏళ్లలోపే ఎక్కువమంది గర్భం దాల్చురన్నారు. దీంతో అనేక శారీరక,మానసిక సమస్యలు వస్తున్నాయన్నారు. పౌష్టికాహార లోపం, రక్తహీనత చోటుచేసుకోని, తక్కువ వయసులోనే మరణాలు సంభవించడం, దీర్ఘకాలం అనారోగ్య సమస్యలతో అల్లాడటం సర్వసాధారమైందన్నారు. బాల్యవివాహాల నిరోదానికి, ప్రభుత్వం చట్టాలు చేసిన, పెద్దగా అరికట్టలేకపోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాలు గురించి తల్లిదండ్రులకు పూర్తి అవగాహన కల్పించాలని మండల వైద్యాధికారిని ఇ.వి.నాగలక్ష్మి దేవి సూచనలు, సలహాలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో హెల్త్ ఎడ్యుకేటర్ మల్లికార్జున మాట్లాడుతూ బాల్య వివాహాలపై అంగన్వాడి వర్కర్లు, విస్తృతంగా అవగాహన కల్పించాలని, తద్వారా బాల్యవివాహాలు తగ్గుతాయి అన్నారు. ఈ అంశంతో పాటు టీనేజ్ ప్రెగ్నెన్సీలతో మాతా శిశు మరణాలు జరిగే అవకాశాలు ఎక్కువగా అవుతాయని తెలియజేసారు. కిశోర వికాసం లింగ నిష్పత్తి సంబంధిత అంశాలపై బాలల పరిరక్షణ కమిటీ అప్రమత్తంగా ఉండాలని చదువు మానేసే అవకాశం ఉన్న బాలలు బాల్య వివాహాలు జరిగే ఆస్కారం ఉన్న కుటుంబాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. బడి మానేసిన పిల్లలను గుర్తించి, వారిని తిరిగి పాఠశాలలో చేర్పించాలన్నారు. బాల్యవివాహాలతో కలిగే అనర్థాలను తల్లిదండ్రులకు అర్థమయ్యేలా చెప్పి. వారిలో మార్పు తీసుకురావాలని, పిల్లల జనన నమోదు పక్కాగా జరిగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేంపెంట గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ,వెలుగు ఏపీఎం-ఉమామహేశ్వరి, అంగన్వాడీ టీచర్స్ శివలక్ష్మి, నాగమణి, నాగమద్దమ్మ, మహిళా పోలీసులు, సచివాలయ వెల్ఫేర్ కార్యదర్శులు, ఇంజనీరింగ్ కార్యదర్శులు, గ్రామ కార్యదర్శులు నాగశేషులు, కృష్ణప్రియ, తదితరులు పాల్గొని, కార్యక్రమం విజయవంతం చేయడం జరిగింది.



## పత్తికొండ టమోటా మార్కెట్ లో
## రైతుల నుండి టమోటా కొనుగోలుకు చర్యలు - జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య







**కర్నూలు, డిసెంబర్ 13(రిపబ్లిక్ న్యూస్)::**

పత్తికొండ టమోటా మార్కెట్ లో రైతుల నుండి టమోటా కొనుగోలుకు చర్యలు తీసుకుంటున్నట్లు జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య ప్రకటనలో తెలిపారు.శుక్రవారం నాడు పత్తికొండ వ్యవసాయ మార్కెట్ యార్డుకు 42 ఉత్పత్తులు వచ్చాయని,ఇందులో 13 టన్నులు వ్యవసాయ మార్కెటింగ్ శాఖ కొనుగోలు చేసి మచిలీపట్నం, గుంటూరు, కర్నూల్లోని ఏపి నగర్, కొత్తపేట, సి క్యాంపు రైతు బజార్లకు పంపిణీ చేయడం జరిగిందని జాయింట్ కలెక్టర్ తెలిపారు.. ఇంతవరకు 34 టన్నుల టమోటా ను రాష్ట్రంలోని వివిధ రైతుబజార్లకు పంపిణీ చేశామన్నారు.పత్తికొండ టమోటా మార్కెట్లో టమోటా కిలో రూ.కనిష్ఠ ధర రూ.4/- లకు కొనుగోలు చేయాలని వ్యాపారులకు ఆదేశాలు జారీ చేశామని జాయింట్ కలెక్టర్ తెలిపారు.ఆ మేరకు చర్యలు తీసుకుంటున్నామని జాయింట్ కలెక్టర్ వివరించారు..

## జిల్లాలో బియ్యం, కందిపప్పు మరియు వంటనూనె ప్రత్యేక కౌంటర్లను మరికొంత కాలం కొనసాగించాలని సంబంధిత శాఖ అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు...



భీమవరం:

శుక్రవారం జిల్లా కలెక్టరేట్ జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో జిల్లాలోని వర్తక సంఘాలు, కిరాణా వ్యాపారస్తులతో బియ్యం, కందిపప్పు, వంటనూనె, మినపప్పు, ఉల్లిపాయలు, బహిరంగ మార్కెట్లో నిత్యవసర సరుకులు ధరలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ టమాట, ఉల్లిపాయలు ధరలు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయన్నారు. నూనె ధర కూడా కొంతవరకు తగ్గిందని నిర్ధారించారు. ప్రస్తుతం ఉన్న బియ్యం, కందిపప్పు మరియు వంటనూనె ప్రత్యేక కౌంటర్లను కొంతకాలం కొనసాగించాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. తణుకు పట్టణంలో ప్రత్యేక కౌంటర్ నందు మినపప్పు కూడా హెూల్సేల్ ధరలకు అమ్మే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ సమీక్ష సమావేశంలో డిఎస్ఓ ఎం సరోజ, ఏఎస్ఓ ఎం రవిశంకర్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి కే సునీల్ కుమార్, సిపిఓ కంటిపూడి శ్రీనివాసరావు, రైతు బజార్ ఎస్టేట్ అధికారి పి. కళ్యాణ్, కిరాణా వర్తక సంఘాల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# పంచ కట్టుకుని వెళ్లి.. అక్రమార్కుల ఆట కట్టించారు

**బండి ఆత్మకూరు మందుల దుకాణంలో విజిలెన్స్ అధికారుల దాడులు**
**ఓంకారేశ్వర దుకాణంలో రూ. 6 లక్షలు, దుర్గా భవానీ రూ 63 వేలు ఫర్టిలైజర్ సీజ్**

**బండి ఆత్మకూరు, డిసెంబర్ 13,( రిపబ్లిక్ న్యూస్):-**

విజిలెన్స్ అధికారులు పంచ కట్టుకొని రైతులాగ ఎరువుల దుకాణానికి వెళ్లి దుకాణం దారుల ఆట కట్టించారు. వారు స్వయంగా రైతుల మాదిరిగానే రెండు బస్తాల యూరియా, రెండు బస్తాల డిఏపిని కొనుగోలు చేశారు. ఈ క్రమంలో ఎమ్మార్పీ ధర కంటే ఒక బస్తా పైన సుమారు రూ 40 నుంచి రూ 50 రూపాయల వరకు అధికంగా వసూలు చేస్తున్నట్లు విజిలెన్స్ అధికారులు గుర్తించారు. దీంతో వారు వెంటనే దుకాణాల్లో తనిఖీలు నిర్వహించి అక్రమంగా నిలువ ఉంచిన యూరియా, డీఏపీలను సీజ్ చేశారు. వ్యవసాయ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం మండల కేంద్రం బండి ఆత్మకూరులోని శ్రీ ఓంకారేశ్వర, దుర్గ భవాని ఎరువులు, పురుగుమందుల దుకాణంలో విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారన్నారు. ఈ దాడుల్లో విజిలెన్స్ సిఐ బంగారం యుగంధర్ బాబు, ఏవో ఎస్.విశ్వనాథ్ లు వేరువేరుగా ఆయా షాపుల్లో యూరియా,డిఏపి కొనుగోలు చేస్తున్నట్లు బిల్లు రాయించుకుని వెంటనే తనిఖీలు చేశారు. అందులోని రికార్డులను పరిశీలించి ఎలాంటి అనుమతులు లేకుండా నిలువ ఉంచిన యూరియా, డీఏపీలను సీజ్ చేసినట్లు వారు తెలిపారు. దీంతో పాటు



వాటి అమ్మకాలను నిలుపు దల చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఎరువులు ఎమ్మార్పీ ధర కంటే అధిక ధరకు విక్రయించడంపై వారు కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. ఈ క్రమంలో ఓంకారేశ్వర షాపులో సుమారు రూ 6 లక్షల విలువగల రసాయనిక ఎరువులు, దుర్గ భవానిలో రూ 63 వేల విలువగల ఎరువులను సీజ్ చేసినట్లు వ్యవసాయ అధికారులు తెలిపారు. ఈ తనిఖీల్లో వారితోపాటు స్థానిక మండల వ్యవసాయ అధికారి స్వాతి, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ అశోక్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# విద్యారంగంలో సంస్కరణలు తప్పవు

**ఇప్పుడు అమలు చేయకపోతే విద్యావ్యవస్థ మనుగడకే ప్రమాదం**
**ఉపాధ్యాయ సంఘాలతో భేటీలో లోకేశ్**
**అమరావతి, డిసెంబరు 13:**

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన ఫలితాలు సాధించడం లక్ష్యంగా సంస్కరణలు అమలుకావాలని మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. సంస్కరణలు ఇప్పుడు అమలుచేయలేకపోతే రాబోయే పదేళ్లలో విద్యావ్యవస్థ మనుగడ ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందన్నారు. శుక్రవారం ఉండవల్లిలోని నివాసంలో ఉపాధ్యాయ సంఘాలతో ఆయన మొదటి సమావేశం నిర్వహించారు. పాఠశాల విద్యలోనే అనేక అంశాలపై దాదాపు నాలుగు గంటలపాటు వారితో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో ఉన్నట్టుగా తమకు ఎలాంటి పరదాలు ఉండవని, సీఎం నుంచి ఎమ్మెల్యే వరకూ అందరూ అందుబాటులో ఉంటారని తెలిపారు. సంస్కరణల అమలులో ఎక్కడైనా పొరపాట్లు జరిగితే వాటిని వెనక్కి తీసుకుంటామని పేర్కొన్నారు. అపార్ ఐడీల రూపకల్పనలో ఇబ్బందులు తలెత్తితే పరిష్కరించామని చెప్పారు. ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థుల సంఖ్య ఏటా తగ్గుతూ వస్తోందని, డ్రాపౌట్లు కూడా పెరుగుతున్నారని ఈ నేపథ్యంలో సంస్కరణలు అమలుచేయక తప్పదని స్పష్టం చేశారు. ఫలితాల విషయంలో ప్రైవేటు పాఠశాలలో పోటీపడాలని నిర్దేశించారు.



ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో ప్రాథమిక పాఠశాలలపై మరింత శ్రద్ధ అవసరమన్నారు. రాష్ట్రంలో 20 కంటే తక్కువ మంది విద్యార్థులున్న బడులు 30 శాతం ఉన్నాయని, 300 పాఠశాలల్లో జీరో అడ్మిషన్లు వచ్చాయని తెలిపారు. యువగళం పాదయాత్రలో జీవో 117 తన దృష్టికి వచ్చిందని, చిన్నపిల్లలు నాలుగైదు కిలోమీటర్ల దూరం వెళ్లడం కష్టమని, అందుకే ఆ జీవోను రద్దుచేసి ప్రత్యామ్నాయ చర్యలు చేపడుతున్నామని వివరించారు. టీచర్లపై యాప్‌ల భారం తగ్గించామని, ఇంకా అమలులో ఉన్న విద్యేతర యాప్‌లను కూడా తొలగించే ప్రయత్నం చేస్తామని లోకేశ్ హామీ ఇచ్చారు. ఆంధ్రా మోడల్ విద్యా విధానం టీచర్లతోనే సాధ్యమని పేర్కొన్నారు. పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ మాట్లాడుతూ... రాష్ట్రంలో ఒక్క పాఠశాల కూడా మూతపడకూడదని మంత్రి లోకేశ్ ఆదేశించారని తెలిపారు. ఫలితాల సాధన, హాజరుశాతం పెంపునకు టీచర్లు కృషి చేయాలని కోరారు. సమావేశంలో ఉన్నతాధికారులు వి.విజయరామరాజు, బి.శ్రీనివాసరావు, ఉపాధ్యాయ సంఘాల నేతలు ఎల్.సాయి శ్రీనివాస్, ఎం.రఘునాథరెడ్డి, ఏజీఎస్ గణపతిరావు, కె.ప్రకాశ్‌రావు, ఎన్.వెంకటేశ్వర్లు, కేఎసఎస్ ప్రసాద్, పీవీ రమణ, వి.శ్రీనివాసరావు, జి.హృదయరాజు, ఎస్.చిరంజీవి, సీహెచ్.మంజుల, కె.భానుమూర్తి ఎస్.బాలాజీ, జీవీ సత్యనారాయణ ఎ.ఎం.గిరిప్రసాద్ పాల్గొన్నారు.